క్లుప్తంగా

రైతులను దగా చేస్తున్న ప్రభుత్వాలు



ములుగు రూరల్(గోవిందరావుపేట): రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దగా చేస్తున్నాయని కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్ అన్నారు. సోమవారం గోవిందరావుపేట మండలం పస్రాలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఎన్నికల సమయంలో రైతులకు రుణమాఫీ, పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. సాగు భూములకు పట్టాలు, పోడు భూములకు పట్టాలు అందిచాలని డిమాండ్ చేస్తూ నేడు(మంగళవారం) పస్రాలో నిర్వహిస్తున్న సమావేశానికి ఎమ్మెల్యే సీతక్క, కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డి, టీపీసీసీ కార్యదర్శి పైడాకుల అశోక్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని రైతులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు సీతారాంనాయక్, నూనేటి శ్యాం, పన్నాల ఎల్లారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటకృష్ణ, రాము, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిరుతిండికి దూరంగా ఉండాలి



మంగపేట: చిరు తిండికి ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని బ్రాహ్మణపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి కారం నిఖిల్‌కుమార్ అన్నారు. మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని బండారుగూడెంలో వైద్యాధికారి నిఖిల్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వైద్యశిబిరంలో పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోషక విలువలు లేని చిరు తిండి తినవద్దని, పిల్లలను సైతం చిరుతిండికి అలవాటు పడకుండా చూడాలన్నారు. హెల్త్ ఎడ్యుకేటర్ జయశ్రీ, ఏఎన్‌ఎం సోమలక్ష్మి, ఆశా కార్యకర్త వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నాయకుల హర్షం

మంగపేట: షెడ్యూల్డ్ ఏరియాలోని ఏజెన్సీ ప్రాంతం కోయ, నాయకపోడ్, చెంచు తెగల ఆటవిక జాతుల భూసమస్య కేసుల పరిష్కారం కోసం హైకోర్టులో 08వ ప్రత్యేక బెంచ్ ఏర్పాటు చేయడంపై ఆదివాసీ సంఘాల నాయకులు నల్లె బోయిన లక్ష్మణ్‌రావు సోమవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. షెడ్యూల్డ్ ఏరియాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే కోయ, నాయకపోడ్, చెంచు తెగల ఆటవిక జాతుల భూసమస్య కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక కోర్టును(బెంచ్)ను ఏర్పాటు చేయాలని కోరుతూ హైకోర్టుకు గిరిజన సంఘాల నాయకులు సోయం రామయ్య(పాల్వంచ), సున్నంరాము(ఎర్రగుంట), మన్యసీమ పరిరక్షణసమితి డోలుదెబ్బ రాష్ట్ర కమిటీ నాయకులు గొప్ప వీరయ్య విజ్ఞప్తులు, దరఖాస్తులలో కోరినట్లు పేర్కొన్నారు. దీనిని పరిశీలించిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టీస్ ఉజ్జల్ భూయాన్‌హైకోర్టులో 08వ కోర్టు (ప్రత్యేక బెంచ్) ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రత్యేక బెంచ్ ఏర్పాటు ద్వారా గిరిజనుల భూసమస్యలు, ఇతర సమస్యలు వేగవంతంగా పరిష్కారం అవుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. గిరిజనుల కోసం హైకోర్టులో ప్రత్యేక బెంచ్‌ను ఏర్పాటు చేసిన జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌కు తమ సంఘాలు, ఏజెన్సీ ప్రాంత గిరిజనుల తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని పేర్కొన్నారు.

రాహుల్‌గాంధీపై కుట్రపూరిత చర్యలు



మహదేవపూర్: కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీపై బీజేపీ, ప్రధాని నరేంద్రమోదీ కుట్రపూరిత చర్యలు చేపడుతున్నారని కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎర్రవెల్లి విలాస్‌రావు, నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీనివాస్‌లు ఆరోపించారు. మండలంలోని అంబట్‌పల్లి గ్రామంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రజల పక్షాన ప్రశ్నిస్తున్న రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడంతో పాటు ఆయన నివసిస్తున్న బంగ్లాను స్వాధీనం చేసుకుంటామని నోటీసులు పంపించడం బీజేపీ దుర్మార్గానికి నిదర్శణమన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, రాబోవు రోజుల్లో గుణపాఠం తప్పదని అన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు మండల రాహుల్, మండలాల అధ్యక్షులు చీమల సందీప్, దండెర రాజేందర్, ఎరుకల ప్రవీణ్, గడ్డం క్రాంతి, శివకుమార్, కిరణ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం: పరీక్ష కేంద్రంలోకి వెళ్తున్న విద్యార్థులు



మంగపేట: రూమ్ నంబర్‌ను చూసుకుంటున్న విద్యార్థులు



మంగపేటలో..



పదో తరగతి పరీక్షలు ప్రారంభం

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్, క్రాస్‌రోడ్డులోని క్రీడా గురుకుల బాలుర పాఠశాలల్లోని పరీక్ష కేంద్రాల్లో పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభమైయ్యాయి. మొత్తం 428 మంది విద్యార్థులకు వంద శాతం హాజరైనట్లు ఎంఈఓ సురేందర్ తెలిపారు. ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు బందోబస్తును నిర్వహించారు. పరీక్ష సమయం కంటే 30 నిమిషాల ముందు విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు తరలివెళ్లారు. పరీక్ష కేంద్రాల వద్ద ఇన్విజిలేటర్లు, సిబ్బంది విద్యార్థుల వద్ద ప్రధాన గేటు వద్ద ఏమైనా మాస్ కాపింగ్‌కు పాల్పడే చీటిలు ఉన్నాయా అని క్షుణ్ణంగా తనిఖీ లోనికి అనుమతిచ్చారు. పల్లె గ్రామాల నుంచి ప్రత్యేక వాహనాల్లో తల్లిదండ్రులతో కలిసి కేంద్రాలకు హాజరయ్యారు. పరీక్ష కేంద్రాల వద్ద తాగునీటి వసతి, వైద్య సదుపాయం ఏర్పాటు చేశారు.

వెంకటాపురం(కె) : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల, చిరుతపల్లి బాలికల ఆశ్రమ పాఠశాలలో సోమవారం పదో తరగతి పరీక్షలు ప్రారంభమైయ్యాయి. ఈ పరీక్ష కేంద్రాల్లో ఆలుబాల జిల్లా పరిషత్ పాఠశాల, కస్తూరిబాగాంధీ పాఠశాల, చిరుతపల్లి బాలికల ఆశ్రమ పాఠశాల, లక్ష్మీనగరం బాలుర ఆశ్రమ పాఠశాల, వెంకటాపురం జిల్లా పరిషత్ పాఠశాలల నుంచి 284 మంది విద్యార్థులు 283 మంది హాజరైయ్యారు. కాగా పరీక్ష కేంద్రాలను తహసీల్దార్ అంటి నాగరాజు, ఎస్సై తిరుపతిరావులు సందర్శించి విద్యార్థులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద గట్టి పోలీస్ భద్రత ఏర్పాటు చేశారు. కాగా సుదూర ప్రాంతాల నుంచి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎస్సై తిరుపతిరావు ఆటోలను ఏర్పాటు చేశారు.

వాజేడు: మండలంలోని పలు పరీక్ష కేంద్రాల్లో పదో తరగతి విద్యార్థులు సోమవారం పరీక్షలు రాశారు.



ఏటూరునాగారం జెడ్పీహెచ్‌ఎస్ వద్ద గుమికూడిన విద్యార్థులు

పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్



పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న గణేష్

ఎస్ఎస్ తాడ్వాయి: మండల కేంద్రంలోని ఇందిరానగర్‌లోని పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ వైవీ గణేష్ సోమవారం పరిశీలించారు. ఎంతమందికి ఎంతమంది విద్యార్థులు పరీక్షలకు హాజరైయ్యారని, ఎంతమంది గైర్హాజరైయారని అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రంలోని విద్యార్థులకు కావాల్సిన సౌకర్యాలు ఏర్పాటు చేశారా అని అధికారులను ఆరా తీశారు. అలాగే మేడారం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలోని పరీక్ష కేంద్రాన్ని కూడా ఆయన పరిశీలించారు.

మండలంలో 144 మందికి 143 మంది విద్యార్థులు హాజరయ్యారు.

మంగపేట: మండలంలో మొదటి రోజు పదోతరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. మండలంలోని కమలాపురం, మంగపేట, రాజుపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ విధించి పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. విద్యార్థులకు మంగపేట హబీబ్ మెడికల్ షాపు యజమాని గఫార్ ఖాన్ శానిటైజర్, మాస్కులను పంపిణీ చేశారు.



వాజేడులో..



వెంకటాపురం(ఎం)లో..



మంగపేట: పోలీస్ స్టేషన్ నుంచి పరీక్ష పేపర్లను తీసుకువస్తున్న అధికారులు



మంగపేట: శానిటైజర్, మాస్కులు పంపిణీ చేస్తున్న గఫార్‌ఖాన్



వెంకటాపురం(కె): పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు



ఏటూరునాగారం: విద్యార్థులను తనిఖీ చేస్తున్న సీఆర్‌పీ సత్యారావు



ఏటూరునాగారంలో..



వెంకటాపురం(కె)లో..

బీఆర్‌ఎస్ జెండా ఎగరాలి



మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

వెంకటాపురం(కె): రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ జెండా ఎగరాలని ఖమ్మం మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు ఆవరణలో బీఆర్‌ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం మండల అధ్యక్షుడు గంపా రాంబాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించే విధంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. పార్టీలో జరిగిన పొరపాట్లను, లోపాలను సవరించుకోని పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నూగూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బోదేబోయిన బుచ్చయ్య, వెంకటాపురం జెడ్పీటీసీ పాయం రమణ, సర్పంచ్‌లు పూజారి ఆదిలక్ష్మి, చిడెం యామిలి, అట్టం సత్యవతి, చిడెం లాలీబాబు, మండల కార్యదర్శి పిళ్లారిశెట్టి మురళి, అధికార ప్రతినిధి డర్రా దామోదర్ తదితరులు ఉన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ



కన్నాయిగూడెం: స్టడీ మెటీరియల్ అందజేస్తున్న దేవ్‌సింగ్

కన్నాయిగూడెం: మండలంలోని వివిధ గ్రామాల నిరుద్యోగులకు గ్రూప్ 2 గ్రూప్ 4కు సంబంధించిన స్టడీ మెటీరియల్‌ను మున్సిపల్ మాజీ కమిషనర్ భూక్యా దేవ్‌సింగ్ సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక వేత్త దొంతి విజేందర్ రెడ్డి, ఆదిలక్ష్మి, వాసం కవిత తదితరులు ఉన్నారు.

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయం ఆవరణలో గ్రూప్ 2, గ్రూప్ 4 పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న 80 మందికి స్టడీ మెటీరియల్‌ను మున్సిపల్ మాజీ కమిషనర్ దేవ్‌సింగ్ సోమవారం అందజేశారు. ఏకగ్రతతో చదివి ఉద్యోగాలను సాధించాలని ఆయన విద్యార్థులను కోరారు. కార్యక్రమంలో ఖాజాపాషా, నాగేశ్వర్ రావు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో ఆరోగ్యానికి మేలు



ప్రతిజ్ఞ చేస్తున్న బడే నాగజ్యోతి

ఎస్ఎస్‌తాడ్వాయి: చిరుధాన్యాలతో ఆరోగ్యానికి మేలని జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. పోషణ్ పక్షం ముగింపు వేడుకలను మండలంలోని కాల్వపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం తల్లీ, బిడ్డ సంక్షేమానికి అమలు చేస్తున్నా ప్రతి పథకాన్ని లబ్ధిదారులకు అందజేయడంలో అంగన్‌వాడీ టీచర్లు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ఇదే స్ఫూర్తితో మరింత కృషి చేయాలని కోరారు. అనంతరం గ్రామస్తులతో స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సుమతి, సర్పంచ్ సంపత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రవి, అంగన్‌వాడీ టీచర్లు శ్రీదేవి, రాంబాయి, ఆశవర్కర్లు నాగమణి, రాజ్యలక్ష్మీ, ఆయాలు పాల్గొన్నారు.

ఘనంగా వసంత సేవ ఉత్సవాలు



సీతారాముల విగ్రహాలను ఊరేగిస్తున్న కమిటీ సభ్యులు

ఎస్ఎస్‌తాడ్వాయి: మండలంలోని కాటాపూర్‌లో సీతరాముల వసంత సేవ ఉత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. సీతారాముల కల్యాణం నిర్వహించన అనంతరం ఐదోవ రోజు సోమవారం రామలయ కమిటీ ఆధ్వర్యంలో సీతారాముల విగ్రహాలను ఊరేగించారు. మహిళలు విగ్రహాలకు మంగళహారతులు పట్టి నీళ్ల అరగించి పూజలు చేశారు. గ్రామస్తులు రంగులు చల్లుకున్నారు. ఆనందోత్సవాలతో వసంత సేవ ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దిడ్డి మోహన్‌రావు, ఉపాధ్యక్షుడు కుసుమ వెంకటేశ్వర్లు, బ్రహ్మాచారి, సయ్యద్‌హుస్సేన్, మద్దురి రాములు, తడక హరిష్, మల్లికార్జునచారి, పల్నాటి నర్సింహులు పాల్గొన్నారు.

పొట్టకూటి కోసం వచ్చి కానరాని లోకాలకు..

- విద్యుదాఘాతంతో ఉత్తర్‌ప్రదేశ్ కూలీ మృతి



రమేష్ మృతదేహం

ఏటూరునాగారం: పొట్టకూటి కోసం వచ్చి కానరాని లోకాలకు వెళ్లాడు ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన ఓ కూలీ. వివరాల్లోకి వెళితే.. ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రంలోని బలరావుపోత్ జిల్లా సిరిసివ్వ గ్రామానికి చెందిన రమేష్(17) అశ్వాపురం ప్రాంతానికి చెందిన కరుణాకర్ వద్దకు పనినిమిత్తం గతంలో వచ్చారు. అయితే ఏటూరునాగారం సర్పంచ్ ఈసం రామ్మూర్తి ఇంటి పనులకు కాంట్రాక్టుకు ఒప్పుకున్న కరుణాకర్ ఉత్తరప్రదేశ్‌కు చెందిన కూలీలతో పనులు చేయిస్తున్నారు. ఇదే క్రమంలో రమేష్ సీలింగ్‌కు స్క్రూను బిగిస్తుండగా కరెంటు వైర్ తెగి అతడు నిలబడిన ఇనుప కుర్చీకి తగిలింది. దీంతో అతడు అపస్మారక స్థితికి పడిపోయాడు. పక్కనే ఉన్న దినేష్ కరెంటు వైర్లు తొలగించడంతో కిందపడ్డారు. హుటాహుటిన సర్పంచ్ తోటి కూలీలు కలిసి ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందారని అక్కడి వైద్యులు వెల్లడించారు. కుటుంబ సభ్యుల నుంచి ఫిర్యాదు తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్ పేర్కొన్నారు.

వంటలకు భగీరథ నీరు వాడాలి

- ఐటీడీఏ పీఓ అంకిత్



సమావేశంలో మాట్లాడుతున్న పీఓ అంకిత్

ఏటూరునాగారం: ఐటీడీఏ పరిధిలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్, గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో వంటలు చేసేందుకు మిషన్ భగీరథ నీటిని ఉపయోగించి వంటలు చేయాలని ఐటీడీఏ పీఓ అంకిత్ గురుకులం, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో 14 పెట్రోల్ బంక్‌లున్నాయని, ఇప్పుడు కొత్తగా 5 బంక్‌లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జీసీసీ ఆఫీస్‌కు కొత్త భవనం కావాలని, అందుకు నిధులు ఉన్నాయని జీసీసీ డీఎం ప్రతాప్‌రెడ్డి పీఓకు వెల్లడించారు. వెంటనే ఎస్టీమేట్లు ఇవ్వాలని ఈఈ హేమలతను పీఓ ఆదేశించారు. 400ల బీటీ రోడ్ల నిర్మాణ పనులు మొదలు పెట్టామని, ఫారెస్టు ఇబ్బంది ఉన్న 5 రోడ్లకు క్లియరెన్స్ వచ్చిందన్నారు. 116 విద్యా సంస్థల భవనాల రిపేరుకు రూ.15 లక్షలు ఒక్కొక్క భవనానికి కేటాయించామన్నారు. ఇందులో 56 భనాల పనులు పూర్తి అయ్యాయన్నారు. మండలానికి ఒక డిగ్రీ కళాశాల ప్రభుత్వం మంజూరు చేసిందని, ఏటూరునాగారంలో కొత్తగా ఏర్పాటు చేశామన్నారు. 64 సబ్ సెంటర్ల వారీగా సమ్మర్ వెకేషన్ వ్యాధులపై సర్వే, చికిత్సలు చేపట్టామన్నారు. వర్షాకాలం కోసం యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. 8 ఎంసీహెచ్(ఎపీడమిక్) వైద్య బృందాలు జిల్లాలో తిరుగుతున్నాయని వెల్లడించారు. 6,761 మందికి 2020–21 ఈఎస్ఎస్ స్కీం కోసం రూ.5,564 లక్షలు కేటాయించామన్నారు. అలాగే 2021–22 లో 2,516 మంది యూనిట్లకు రూ.2,236 లక్షలు మంజూరు ఇచ్చామన్నారు. ట్రైబల్ రిలీఫ్ ఫండ్ కింద రూ. 20లక్షలు వెచ్చించి ఆపదలో ఉన్న గిరిజన కుటుంబాలను ఆదుకున్నామన్నారు. ఐటీడీఏ పరిధిలో, ఆఫీస్‌లో పనిచేసే వారి హాజరు రిజిస్టర్‌ను క్షుణ్ణంగా పరిశీలించి విధులకు డుమ్మా కొడుతున్న వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఇందుకు రోజు హాజరును పరిశీలించాలని ఏఓ దామోదరస్వామిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీఓ వసంతరావు, డీడీ పోచం, ఆర్ఎసీఓ రాజ్యలక్ష్మి, సీడీపీఓ హేమలత, పీహెచ్ఓ రమణ, ఎస్ఓ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరం ప్రారంభం

వెంకటాపురం(కె): మండల పరిధిలోని బర్లగూడెం గ్రామంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సోమవారం కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ నర్సింహామూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయతీలోని ప్రజలు కంటి వెలుగు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ంటి సమస్య ఉన్న ప్రతీ ఒక్కరికి కంటివెలుగు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. కంటి సంబంధిత వ్యాధులు ఉన్నవారికి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు, మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. కంటి ఆపరేషన్లు అవసరమైన వారిని రెఫర్ చేయనున్నట్లు అనంతరం కంటి వెలుగు శిబిరంలో సర్పంచ్ కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అంటి నాగరాజు, వైద్య సిబ్బందితో పాటు తదితరులు ఉన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..



ఉపాధ్యాయులతో విద్యార్థులు

కన్నాయిగూడెం: మండల పరిధిలోని బుట్టాయిగూడెం పాఠశాలలో సోమవారం స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒక్క రోజు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

నల్లబెల్లం స్వాధీనం



స్వాధీనం చేసుకున్న నల్లబెల్లం, గుడుంబా

వెంకటాపురం(కె): మండల పరిధిలోని నూగూరు గ్రామ సమీపంలో సోమవారం రాత్రి అక్రమంగా తరలిస్తున్న నల్లబెల్లం, గుడుంబాను ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ సీఐ అశోక్ కథనం ప్రకారం ఛత్తీస్‌గఢ్ నుంచి పాత్రాపురం గ్రామానికి ఆటోలో నల్లబెల్లం, గుడుంబా అక్రమంగా తరలిస్తున్నారనే సమాచారం మేరకు సిబ్బందితో కలిసి నూగూరు గ్రామ సమీపంలో దాడులు నిర్వహించినట్లు తెలిపారు. 350 కిలోల నల్లబెల్లం, 50 లీటర్ల గుడుంబాతో పాటు ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ అశోక్ తెలిపారు.